www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
30 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 234

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## శవాలదిబ్బగా నేపాల్ సరిహద్దులు

- 620 దాటిన మృతుల సంఖ్య.. గల్లంతైన వారి సంఖ్య 2,400కు పెరుగుదల
- గల్లంతైన వారిలో 300 మందికి పైగా భారతీయులు
- నేపాల్‌పై రూ.40వేల కోట్ల దెబ్బ!
- విధ్వంసం జరిగిన సరిహద్దు ప్రాంతానికి చేరుకున్న చైనా రెస్క్యూ టీమ్
- శిథిలాలు తప్ప ఏమీ మిగల్లేదని గుర్తింపు



02

## 73 లక్షల ఓట్లు డేంజర్‌లోనా?

- ఓటర్ల జాబితాపై సీఎం రేవంత్‌రెడ్డి ఆందోళన
- 73.39 లక్షల ఓట్లు 'ఏఎస్‌డీడీ' జాబితాలో
- ఓటర్ల క్లెయిమ్ గడువు 4 వారాలు పెంచాలని డిమాండ్
- నోటీసులకు స్పందించే గడువు పెంచాలని విజ్ఞప్తి
- బూత్ స్థాయిలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచన
- అదనపు ఈఆర్వోలను నియమించాలని ఈసీకి రేవంత్ లేఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రక్రియ వల్ల రాష్ట్రంలోని అర్హులైన పౌరుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు మంది పేర్లు జాబితా నుంచి తొలగించబడే అవకాశం కనిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పౌరుడికి అత్యంత కీలకమైన రాజ్యాంగబద్ధ ఆయుధం. అలాంటి ప్రాథమిక హక్కుకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత రాజ్యాంగ వ్యవస్థలపై ఉంది. అర్హులైన ఏ ఒక్క పౌరుడు తన ఓటు మిగతా 3లో..



# సర్కార్‌పై ఉద్యోగుల సమరశంఖం

- సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్
- ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై పోరాటం
- సెప్టెంబర్ 2 నుంచి కార్యక్రమాలు
- నాంపల్లిలో జేఏసీ సన్నాహక సమావేశం
- జిల్లాల వారీగా ప్రచార సభలు
- భారీ సమీకరణకు కార్యాచరణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఉద్యోగ సంఘాల సమన్వయంతో ప్రచారం వేగవంతం చేయాలని నాయకులు నిర్ణయించారు. ప్రతి శాఖ ఉద్యోగుల భాగస్వామ్యానికి ప్రయత్నాలు ముమ్మరం కానున్నాయి. చలో హైదరాబాద్ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు సెప్టెంబర్ 2న తొలి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆ రోజు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించాలని జేఏసీ నిర్ణయించింది. అదే సమయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు, హైదరాబాద్ నగరశాఖలకు చెందిన ప్రతినిధులతో సంయుక్త సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఉద్యమ లక్ష్యాలు, ఉద్యోగుల డిమాండ్లు, సమీకరణ విధానంపై ఈ సమావేశంలో స్పష్టత ఇవ్వనున్నారు. ప్రతి జిల్లా నుంచి ఎంతమంది మిగతా 2లో..

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కీలక కార్యాచరణ ప్రకటించింది. తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జేఏసీ వెల్లడించింది. ఈ ఆందోళనకు ముందుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను సమీకరించేందుకు సెప్టెంబర్ 2 నుంచి వరుస కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి తుది నిర్ణయాలు తీసుకున్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లేందుకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రధాన అస్త్రంగా ఉపయోగించాలని జేఏసీ భావిస్తోంది.

## కవిత పాంచజన్య వ్యూహం



- నిజామాబాద్‌లో కవిత 'పాంచజన్య సంకల్ప సభ'కు సిద్ధం
- 'సామాజిక న్యాయ తెలంగాణ' కవిత ప్రధాన అజెండా
- కేడర్ బలోపేతం, క్షేత్రస్థాయి సమీకరణంపై ఫోకస్
- అన్ని ఉమ్మడి జిల్లాల్లో భారీ సభలకు రోడ్‌మ్యాప్
- 119 నియోజకవర్గాల్లో సభలు నిర్వహించేలా వ్యూహం
- కామారెడ్డిలో భారీ ముగింపు సభకు ప్లాన్

02

## రూ. 40 కోట్ల టెండర్.. రూ. 2.5 కోట్ల ముడుపులు?

- రూ.40 కోట్ల టెండర్.. ఒకే సంస్థకు మళ్లీ మళ్లీ కాంట్రాక్టులు!
- పార్టీ మారినా.. ప్రభుత్వం మారినా అధికారిణి మాత్రం అదే శాఖలో!
- కాంట్రాక్ట్ కోసం రూ.2.5 కోట్ల ముడుపులు చెల్లించినట్టు ఆరోపణలు
- రెండు విడతల్లో నగదు చెల్లింపులు జరిగినట్టు సమాచారం
- మొత్తం వ్యవహారం వాట్సాప్ కాల్స్ ద్వారానే నడిపినట్టు ఆరోపణలు
- అధికారిణి వెనుక బలమైన రాజకీయ అండ ఉందా? అనే చర్చ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** వడ్డించేవాడు మన వాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఫరవాలేదనే నానుడిని ఒక మహిళా ఐఏఎస్ అధికారి అక్షరాలా నిజం చేసి చూపిస్తున్నారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా ఆమె అక్రమ దందా మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. శాఖాపరమైన నిధులను దర్జాగా తన సొంత ఖాతాలోకి మళ్లించుకుంటున్నారు. సాంకేతికతను ఆసరాగా చేసుకుని విజిలెన్స్ కన్నుగప్పి నిధుల దోపిడీకి పాల్పడుతున్నారు. సాధారణ ఫోన్ కాల్స్ వాడకుండా కేవలం వాట్సాప్ కాల్స్ ద్వారానే గుట్టుచప్పుడు కాకుండా పర్సంటేజీల బేరసారాలు నడుపుతున్నారు. అభివృద్ధి పనుల పేరిట ప్రభుత్వం విడుదల చేసే ప్రజాధనాన్ని కాంట్రాక్టర్ల ద్వారా లూటీ చేయిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి తనకు అనుకూలమైన ప్రైవేటు సంస్థలకే టెండర్లు దక్కేలా చక్రం తిప్పుతున్నారు. ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఎటువంటి విచారణలకు భయపడకుండా వ్యవహారాలు చక్కబెడుతున్నారు. ప్రభుత్వ విధానాలను తుంగలో తొక్కి కాసుల కక్కుర్తితో నిబంధనలను తమకు నచ్చినట్లు మార్చేస్తున్నారు. అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు చక్రం తిప్పుతూ నిధుల మళ్లింపులో ఆరితేరిపోయారు. పరిపాలనా వ్యవహారాల కన్నా వ్యక్తిగత సంపాదన మీదే ఆమె ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గతంలో గులాబీ పార్టీ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన ఒక జిల్లాకు ఆమె కలెక్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలోనే పాలనాపరమైన లొసుగులను వాడుకోవడంలో మంచి పట్టు సాధించారు. జిల్లా పరిధిలో జరిగిన అనేక భూకేటాయింపులు, అభివృద్ధి పనుల్లో విపరీతమైన ఆరోపణలు వెల్లువెత్తినా రాజకీయ ప్రాబల్యంతో బయటపడ్డారు. ఆ తర్వాత రాజధానిలోని ఒక కీలక మిగతా 2లో..

## ఓ వేపచెట్టు.. రెండు శవాలు

- పాతికేళ్లుగా కొనసాగుతున్న వేపచెట్టు వివాదం ఇద్దరి ప్రాణాలు బలి
- చెట్టు నరికివేతపై జరిగిన గొడవలో రాము గొడ్డలితో హతమార్చాడు
- కేసు నుంచి తప్పించుకునేందుకు కన్నతండ్రి సైదాపైనా దాడి చేసి చంపాడు
- రెండు హత్యలతో ఆగ్రహించిన గ్రామస్తులు రాము ఇంటిని చుట్టుముట్టారు

03





## రేవంత్! దివ్యాంగులపై మానవత్వం లేదా?

- దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలి: హరీశ్‌రావు
- రేవంత్ ప్రభుత్వం రూ.66 వేల బాకీ పడిందని ఆరోపణ
- బ్యాక్‌లాగ్ పోస్టులు, ఉచిత బస్సు హామీలు ఏమయ్యాయని ప్రశ్న
- దివ్యాంగుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడతామన్న హరీశ్
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు బీఆర్ఎస్ సిద్ధం
- త్వరలో బీఆర్ఎస్ దివ్యాంగుల విభాగం ఏర్పాటు చేస్తామని ప్రకటన

02



## ఇన్ సర్వీస్ టీచర్ల టెట్ షెడ్యూల్ విడుదల

- సెప్టెంబర్ 8 నుంచి ప్రత్యేక టెట్ పరీక్షలు ప్రారంభం
- రోజుకు మూడు షిఫ్టుల్లో స్పెషల్ టెట్ పరీక్షలు

05

## ప్రైవేట్ స్కూళ్లకు సర్కార్ షాక్

- ప్రైవేట్ స్కూళ్లపై ఆన్‌లైన్ ఫిర్యాదుల వ్యవస్థ
- పీఎస్‌సీఎమ్ఎస్ ద్వారా తల్లిదండ్రులకు సులభమైన కంప్లైంట్
- అధిక ఫీజులు, అదనపు చార్జీలపై ఫిర్యాదు చేసే అవకాశం
- మౌలిక వసతులు, భద్రతా సమస్యలపైనా కంప్లైంట్
- గ్రీవెన్స్ ఐడీతో ఫిర్యాదు స్టేటస్ ట్రాకింగ్

03




## తెలంగాణ అసెంబ్లీకి సమరం!

- సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
- 22-ఏ భూములపై సభలో హాట్ చర్చకు ఛాన్స్
- కృష్ణా, గోదావరి జల వివాదాలపై వాడివేడి
- రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై చర్చ
- కాళేశ్వరం, హ్యామ్ రోడ్లు, అమృత్ టెండర్లపై ఫోకస్
- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం?



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ ఎనిమిదవ సమావేశాలలో భాగంగా రెండో విడత కొలువు తీరడానికి రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ ఏడు నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. సమావేశాల సమాచారాన్ని శాసనసభ్యులకు అసెంబ్లీ సెక్రటరీ రెండ్ల తిరుపతి అధికారికంగా పంపించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు అందరూ మిగతా 2లో..



# సర్కార్‌పై ఉద్యోగుల సమరశంఖం

మొదటిపేజీ తరువాయి

పాల్గొనాలనే అంశంపైనా సంఘాలు దృష్టి సారించనున్నాయి. సెప్టెంబర్ 10 కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని నాయకత్వం సూచించింది. పోస్టర్ల విడుదలతో పాటు ఉద్యోగుల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సంఘటిత ఉద్యమమే మార్గమని జేఏసీ భావిస్తోంది. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై స్పష్టమైన పరిష్కార హామీ కోరుతూ ఉద్యోగులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. శాఖల మధ్య సమన్వయం కోసం బాధ్యతలు కూడా నాయకులు పంచుకున్నారు. జిల్లాల వారీగా సన్నాహక సమావేశాల షెడ్యూల్‌ను కూడా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. సెప్టెంబర్ 3న నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 5న ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉద్యోగ సంఘాల నేతలు సమావేశమై చలో హైదరాబాద్ కార్యాచరణపై చర్చించనున్నారు. సెప్టెంబర్ 7న మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో సన్నాహక కార్యక్రమాలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 8న ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల ఉద్యోగ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి ప్రాంతంలో ఉద్యోగుల సమస్యలను సమీక్షించి ప్రధాన డిమాండ్లపై ఏకాభిప్రాయం తీసుకురావడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని తెలుస్తోంది. జిల్లా స్థాయి సమావేశాల ద్వారా సెప్టెంబర్ 10 ఉద్యమానికి బలమైన పునాది వేయాలని జేఏసీ భావిస్తోంది. ఉద్యోగ సంఘాల నాయకులు తమ సభ్యులను పెద్ద ఎత్తున సమీకరించేందుకు ఇప్పటికే రంగంలోకి దిగుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఉద్యోగులను కలుపుకుని పోరాటాన్ని విస్తరించే వ్యూహం అమలు కానుంది. ఈ సమావేశాల్లో పాల్గొనే ప్రతినిధులకు కార్యాచరణ వివరాలు అందించనున్నారు. రాష్ట్ర ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో జేఏసీ ఈ ఉద్యమానికి సిద్ధమవుతోంది. ఉద్యోగ వర్గాల్లో ఉన్న అసంతృప్తిని సంఘటిత శక్తిగా మార్చడంపై నాయకత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. చలో హైదరాబాద్ కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి బలమైన సందేశంగా మారాలని జేఏసీ ఆశిస్తోంది. సన్నాహక సమావేశాల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకుని తదుపరి కార్యాచరణను మరింత పటిష్టం చేయనున్నారు. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు జరిగే వరుస సమావేశాలు ఉద్యమానికి కీలకంగా మారనున్నాయి. అన్ని జిల్లాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే భారీ సమీకరణ సాధ్యమవుతుందని జేఏసీ నాయకులు విశ్వసిస్తున్నారు. ఉద్యోగుల హక్కులు, పెండింగ్ డిమాండ్లు ప్రధాన ఎజెండాగా నిలవనున్నాయి. ప్రభుత్వం స్పందించే వరకు పోరాట పంథాను కొనసాగించాలనే అభిప్రాయం ఉద్యోగ సంఘాల్లో వ్యక్తమవుతోంది. ఉద్యమ స్వరూపంపై సమావేశాల్లో మరిన్ని నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. చలో హైదరాబాద్ విజయమే తదుపరి పోరాట దిశను నిర్ణయించే అంశంగా మారనుంది. సెప్టెంబర్ 10 తేదీ సమీపిస్తున్న కొద్దీ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది. జిల్లాల వారీగా నిర్వహించే సమావేశాల ద్వారా ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకురావడమే జేఏసీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. నాంపల్లిలో జరిగిన సన్నాహక సమావేశంలో ఖరారు చేసిన కార్యాచరణ ప్రకారం ప్రతి జిల్లాలో ప్రచారం, సమీకరణ కార్యక్రమాలు సాగనున్నాయి. చలో హైదరాబాద్‌కు ముందు పోస్టర్ ఆవిష్కరణతో ఉద్యమ ప్రచారానికి అధికారిక శ్రీకారం చుట్టనున్నారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని జేఏసీ ప్రభుత్వాన్ని కోరుతోంది. భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొంటే ప్రభుత్వంపై రాజకీయ, పరిపాలనా ఒత్తిడి పెరిగే అవకాశముంది. అందుకే సెప్టెంబర్ 10 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సంఘాలు సమాయత్తమవుతున్నాయి.

## శవాలదిబ్బగా నేపాల్ సరిహద్దులు

**ఖాట్మండ్:**

హిమానీనదం విరిగిపడి.. రాకాసి వరదలు సృష్టించిన పెను ప్రకృతి విపత్తు ధాటికి నేపాల్‌టిబెట్ సరిహద్దులు శవాల దిబ్బలను తలపిస్తున్నాయి. భోటే కోషి, త్రిశూలి నదులు ఉప్పొంగి సృష్టించిన విలయానికి చనిపోయిన వ్యక్తుల మృతదేహాలు రోడ్లు, నదులు, కాలువల్లో కనిపిస్తున్నాయి. శనివారం 5వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగగా పెద్ద సంఖ్యలో డెడ్ బాడీలను గుర్తించారు. నేపాల్ అధికారిక వివరాల ప్రకారం ఇప్పటివరకు కనీసం 626 మృతదేహాలను వెలికితీశారు. టిబెట్ వైపు కూడా మరో 7 మరణాలు నమోదయ్యాయి. మొత్తం 2,426 మందికి పైగా ప్రజలు ఆచూకీ లేకుండా పోయారని నేపాల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ శనివారం ప్రకటించింది. గల్లంతు అయిన వారిలో 517 మందికి పైగా విదేశీయులు ఉండగా, భారత్‌కు చెందిన భక్తులు, పర్యాటకులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపింది. టిబెట్ సరిహద్దు వైపు మరో 554 మంది గల్లంతైనట్లు చైనా అధికారులు వెల్లడించారు. కైలాస మానససరోవర యాత్ర, తీర్థయాత్రలకు వెళ్లిన భారతీయులలో 300 మందికి పైగా ఆచూకీ లభించడం లేదు. రక్షించిన వారి సంఖ్య 3,700 దాటింది. అయితే, వాతావరణం అనుకూలించకపోవడం, ఘోరంగా పాడైన రోడ్డు మార్గాల కారణంగా రెస్క్యూ చర్యల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. హెలికాప్టర్ల ద్వారా జరిగే రెస్క్యూ ఆపరేషన్లకు కూడా తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

**శిథిలాలు తప్ప ఏమీ మిగల్లేదు**

దాదాపు నాలుగు రోజుల తర్వాత కష్టతరమైన పర్వత ప్రాంతాలను దాటి, రోప్‌ల సహాయంతో అటవీ మార్గాల్లో 21 మంది సభ్యుల చైనా రెస్క్యూ బృందం శనివారం సరిహద్దు ప్రాంతానికి చేరుకుంది. ఆ ప్రదేశంలో శిథిలాలు మాత్రమే మిగిలాయని వెల్లడించింది. సరిహద్దు కాంప్లెక్స్ చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలన్నీ మీటర్ల కొద్దీ మట్టి, రాళ్లు, విరిగిన చెట్ల కింద పూడుకుపోయాయని వివరించింది. చైనానేపాల్ సరిహద్దులో ఎంతో కీలకమైన 'గిరోంగ్' సరిహద్దు చెక్‌పోస్ట్ వరద ఉధృతికి ఊరూపేరు లేకుండా కొట్టుకుపోయింది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో కొండ చరియలు, మంచు, మట్టి, రాళ్ల తోటి దూసుకొచ్చిన రాకాసి వరద ఉధృతికి నేపాల్ ప్రభావిత ప్రాంతంలోని గ్రామాలు, బ్రిడ్జిలు, రోడ్లు, జల విద్యుత్ కేంద్రాలు తుడిచిపెట్టుకుపోయాయి.

# రేవంత్! దివ్యాంగులపై మానవత్వం లేదా?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగులపై కనీస మానవత్వం లేకుండా దగా చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. వారికి రూ.6,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి.. ఒక్కొక్కరికీ రూ.66 వేలు బాకీ పడ్డారని గుర్తు చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు, ఉచిత బస్సు ఏమైందని నిలదీశారు. అందాల పోటీలకు, ఫుట్ బాల్ సోకులకు డబ్బులుంటాయని.. కానీ పెన్షన్లకు ఉండవా అని ప్రశ్నించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వారి తరఫున గొంతు ఎత్తుతామన్నారు. ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాకు పూనుకుంటామని చెప్పారు. శనివారం హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమర శంఖారావం సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచిపోయాయి. రాష్ట్రంలోని 5 లక్షల 11 వేల మంది దివ్యాంగులకు హామీ ఇచ్చిన నెలకు రూ.6000 చొప్పున లెక్కేస్తే.. ఒక్కొక్క దివ్యాంగుడికి ఈ ప్రభుత్వం ఏకంగా 66 వేల రూపాయలు బాకీ పడింది. సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో దివ్యాంగుల పక్షాన, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ బలమైన గొంతుకగా నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. ఈరోజు తెలంగాణలో ఉన్నది దయలేని ప్రభుత్వం. దివ్యాంగుల పట్ల కనీస మానవత్వం కూడా లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఆనాడు దివ్యాంగుల కష్టాలను అర్థం చేసుకున్న కేసీఆర్, నెలకు కేవలం రూ.500గా ఉన్న పెన్షన్‌ను 8 రెట్లు పెంచి రూ.4,016 చేశారు. వారిని ఓటర్లుగా కాదు, కుటుంబ సభ్యులుగా చూసుకున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆసరా పెన్షన్ల కోసం సుమారు రూ.54 వేల కోట్లు ఖర్చు చేస్తే, అందులో కేవలం దివ్యాంగుల కోసమే రూ.10,300 కోట్లు అందజేశాం. ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్ ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు డబుల్ బెడ్రూం ఇళ్లలో 5 శాతం రిజర్వేషన్, విద్యా ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించింది కేసీఆర్ గారే. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని దేశంలోనే అత్యుత్తమంగా అమలు చేసిన రాష్ట్రంగా 2015లోనే తెలంగాణ జాతీయ అవార్డు గెలుచుకుంది. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల పెన్షన్‌ను ఒక్క రూపాయి కూడా పెంచలేదు. పైగా నెలనెలా ఇవ్వాల్సిన పెన్షన్‌ను ఒక నెల ఇస్తూ, ఇంకో నెల ఆపుతూ.. ఏకంగా మూడు నెలల పెన్షన్ ఎగ్గొట్టాడు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.6000 పెన్షన్, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ.. ఇలా ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి దగా చేశారు. ఒక్క బ్యాక్‌లాగ్ పోస్టును కూడా భర్తీ చేయలేదు. ఎన్నికలు దగ్గర పడే సమయానికి ఆరు నెలల పెన్షన్లు విదిలించి ప్రజలను మభ్యపెట్టొచ్చు అనుకుంటున్నారేమో! దివ్యాంగులు మీ మోసాలను మర్చిపోరు. మిమ్మల్ని నమ్మరు. దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా? లేక మనసు లేదా? అందాల పోటీలకు, ఫుట్‌బాల్ సోకులకు, మూసీ సుందరీకరణకు వందల, లక్షల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఫ్యూచర్ సిటీ పేరుతో ఆర్భాటాలు చేయడానికి, దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా టీవీల్లో మీ ఫొటోలతో ప్రకటనలు ఇచ్చుకోవడానికి కోట్లు ఉంటాయి కానీ పెన్షన్లకు ఉండవా? కేసీఆర్ గారు అత్యద్భుతమైన సెక్రటేరియట్ కట్టారు, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారు. జూబ్లీహిల్స్ లో నీకు నివాసం ఉంది. అయినా ఇవన్నీ కాదన్నట్టు కొత్త క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు ఖర్చు చేయడానికి మాత్రం డబ్బులు ఉంటాయి. వాస్తవం ఏంటంటే.. బడా కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లిస్తే వాళ్ల నుంచి మీకు కమీషన్లు వస్తాయి. అదే దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తే కమీషన్ రాదు కదా! అందుకే దివ్యాంగులను నిర్లక్ష్యం చేస్తున్నారు. 33 నెలల కాలంలోనే రూ.30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మేశారు. అత్యంత ఖరీదైన ప్రభుత్వ ఆస్తులను ముఖ్యమంత్రి తన సొంత తమ్ముడికి కట్టబెడుతున్నాడు. ఇవన్నీ చేయడానికి డబ్బులున్నాయి కానీ.. దివ్యాంగుల పెన్షన్‌కు మాత్రం దిక్కులేదు. దివ్యాంగులను చిన్నచూపు చూసినా, అవహేళన చేసినా.. వాడే అసలైన దివ్యాంగుడు. మీరు కాదు. మీ సత్తా ఏంటో, మీ శక్తి ఏంటో రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి చూపిద్దాం. రేవంత్ రెడ్డికి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేవలం రియల్ ఎస్టేట్ దందాలు మాత్రమే తెలుసు. కానీ, మాకు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయడం తెలుసు. మేమేం గొంతెమ్మ కోరికలు, కొత్త కోరికలు అడగటం లేదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే అమలు చేయమంటున్నాం. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. వంద రోజులు పోయి వెయ్యి రోజులు వస్తోంది. ఇంకెప్పుడు అమలు చేస్తావు రేవంత్ రెడ్డి? మీరు దిగిపోయే కాలం దగ్గరపడింది. వెంటనే దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి. లేదంటే మీ హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేపడతాం. మీకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని అన్ని వర్గాలనూ రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేశాడు. అందరినీ రోడ్డు మీదికి తెచ్చి ధర్నాలు చేయిస్తున్నాడు. జీవో 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. జాబ్ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ ఏదని నిరుద్యోగ యువత ధర్నాలు చేస్తున్నారు. 24 గంటల కరెంటు కోసం, యూరియా కోసం, రైతుబంధు నిధుల కోసం అన్నదాతలు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.6 వేల పెన్షన్ ఎప్పుడిస్తావు? ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడిది? బ్యాక్‌లాగ్ పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తావు? అని ప్రశ్నిస్తూ నేడు దివ్యాంగులు ధర్నాలు చేయాల్సిన దుస్థితి వచ్చింది. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించి, మాయమాటలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి నేడు కేవలం కమీషన్లు, కాంట్రాక్టులపైనే ధ్యాస తప్ప.. బాధల్లో ఉన్న ప్రజలను పట్టించుకునే తీరిక లేదు. ఎన్నికల ముందు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పేరిట ఊదరగొడుతూ డిక్లరేషన్లు ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చాక అందులో ఒక్కటంటే ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఏం మాట్లాడినా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను, మీ గురువు గారిని ఆదర్శం అంటావు కదా రేవంత్ రెడ్డి.. అక్కడ మీ గురువు గారు దివ్యాంగులకు నెలకు రూ.6 వేల వరకు పెన్షన్ ఇస్తున్నారు. మరి నువ్వెప్పుడు ఇస్తావ్ రేవంత్ రెడ్డి. పేద ఆడబిడ్డలకు అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కూడా నిలిపివేసే కుట్ర చేస్తున్నారు. కోర్టు స్టే పేరు చెప్పి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మరి అదే హైకోర్టు 'హైడ్రా' కూల్చివేతలను ఆపాలని స్పష్టంగా ఆదేశించినప్పుడు ఎందుకు అమలు చేయలేదు రేవంత్ రెడ్డి, పేదల పథకాలకు వచ్చేసరికి కోర్టు సాకులు, కూల్చివేతలకు వచ్చేసరికి బుల్డోజర్ల దాష్టీకమా? దివ్యాంగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలి. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఒక్కో గ్రామాన్ని చైతన్యవంతం చేసి ఈ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. రేవంత్ రెడ్డి వైఫల్యాలను, మోసపూరిత హామీలను సోషల్ మీడియా వేదికగా ప్రజలందరికీ తెలియజేయాలి. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున మూడు కీలక కార్యాచరణలను ప్రకటిస్తున్నాం. త్వరలోనే ఒక నిర్దిష్టమైన తేదీని ఖరారు చేసి, హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద దివ్యాంగుల హక్కుల సాధన కోసం భారీ ఎత్తున 'మహా ధర్నా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. కేసీఆర్‌తో మాట్లాడి, త్వరలోనే పార్టీలో అధికారికంగా బీఆర్ఎస్ దివ్యాంగుల విభాగంను ఏర్పాటు చేసి, మీ సమస్యలపై నిరంతరాయంగా అండగా నిలబడతాం అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# కవిత 'పాంచజన్య' వ్యూహం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణ రాజకీయ చిత్రపటంలో సరికొత్త సమీకరణాలు వేగంగా తెరపైకి వస్తున్నాయి. ఒకప్పుడు గులాబీ దళానికి కంచుకోటగా నిలిచిన నిజామాబాద్ వేదికగా సరికొత్త రాజకీయ ప్రయాణానికి బలమైన పునాది పడుతోంది. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో సరికొత్త వ్యూహరచన జరుగుతోంది. స్థానిక కలెక్టరేట్ మైదానంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పాంచజన్య సంకల్ప సభ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సభ ద్వారా తన ఉనికిని చాటాలని ఆమె భావిస్తున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికను ప్రజల ముందుంచేందుకు విస్తృత ఏర్పాట్లు సాగుతున్నాయి. ప్రజా సమస్యలను ప్రధాన అస్త్రంగా మార్చుకుని ముందడుగు వేయడానికి కసరత్తు పూర్తయింది. కీలక నాయకులు బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విస్తృత స్పందన తెచ్చుకోవడమే లక్ష్యంగా నాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాబోయే కాలంలో పార్టీ ప్రభావం ఎలా ఉంటుందో ఈ సభ స్పష్టం చేయనుంది. సామాజిక న్యాయం నినాదంతో ప్రజా బాహుళ్యంలోకి బలంగా చొచ్చుకుపోవడానికి పక్కా కార్యాచరణ సిద్ధమైంది. అణగారిన వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఎజెండాను రూపొందించారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని నాయకత్వం భావిస్తోంది. వివిధ వర్గాల సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది. ప్రజా బలం తోడైతేనే సుదీర్ఘ పోరాటం సాధ్యమవుతుందని పార్టీ గట్టిగా నమ్ముతోంది. భవిష్యత్ ఉద్యమాలకు నిజామాబాద్ వేదిక మొదటి మైలురాయిగా మారనుంది. రాజకీయంగా కొత్త దారులు వెతుకుతున్న వేళ ఈ విధానం ప్రజల్లో ఆదరణ పొందుతుందని భావిస్తున్నారు. పాలక పక్షాల వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా ప్రజల విశ్వాసం పొందాలని చూస్తున్నారు. సామాజిక సమీకరణాలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపుతున్నాయి. సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు నాయకులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. కుల సంఘాల ప్రతినిధులు, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి వర్గం మద్దతు కూడగట్టేలా విస్తృత స్థాయి సంభాషణలు సాగుతున్నాయి. గ్రామ స్థాయి నుంచి పటిష్టమైన యంత్రాంగాన్ని నిర్మించడంపై దృష్టి సారించారు. బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ప్రజా సమస్యలపై పోరాడే వారికే పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక నాయకత్వానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా యంత్రాంగాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ సమీకరణాలు భవిష్యత్తులో పార్టీని బలమైన రాజకీయ శక్తిగా నిలబెడతాయని భావిస్తున్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా కేడర్‌ను క్రియాశీలకంగా ఉంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. సమష్టి కృషితోనే మార్పు సాధ్యమని కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్త విస్తరణకు సంబంధించి పూర్తి స్థాయి రోడ్‌మ్యాప్ సిద్ధమైంది. తొలి దశలో ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. తదుపరి దశలో మండల కేంద్రాలు, ప్రధాన గ్రామ పంచాయతీల్లో విస్తృత సమావేశాలు ఉంటాయి. ప్రతి గ్రామాన్ని చేరుకునేలా విడతలవారీగా యాత్రలు చేపట్టనున్నారు. అన్ని నియోజకవర్గాల్లో నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలకు సీనియర్ నేతలను ఇన్చార్జులుగా నియమించి బాధ్యతలు అప్పగించారు. చివరగా కామారెడ్డి వేదికగా భారీ ముగింపు సభను నిర్వహించేందుకు ముందస్తు కసరత్తు జరుగుతోంది. ప్రజా మద్దతు కూడగట్టడమే ప్రధాన లక్ష్యంగా యాత్ర సాగనుంది. ఈ యాత్ర ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలని ఆశిస్తున్నారు. సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని విశ్వసిస్తున్నారు. కొత్త వేదిక ఏర్పాటు విస్తరణ క్రమంలో పలు సవాళ్లు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంస్థాగత యంత్రాంగాన్ని స్వల్ప కాలంలో క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లడం పెద్ద పరీక్షగా మారనుంది. ఆర్థిక వనరుల సమకూర్పు, సమన్వయం సాధించడం వంటి అంశాలు ఎంతో కీలకం. ఆశించిన స్థాయిలో ప్రజా స్పందన రాబట్టడంపైనే ప్రణాళికల విజయం ఆధారపడి ఉంటుంది. అధికార పక్షం నుంచి వచ్చే రాజకీయ ఒత్తిళ్లను తట్టుకుని నిలబడాల్సి ఉంటుంది. ప్రజల్లో నమ్మకం కలిగించడమే అన్నింటికంటే ప్రధాన సవాలు. కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా నిరంతరం పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ప్రజాక్షేత్రంలో గట్టి పోటీని తట్టుకుని నిలబడటానికి స్పష్టమైన విధానాలు అవసరం. నాయకుల మధ్య అంతర్గత విభేదాలు రాకుండా చూసుకోవడం తప్పనిసరి. ఈ అడ్డంకులను అధిగమిస్తేనే రాజకీయంగా స్థిరపడే అవకాశాలు ఉంటాయి. నిజామాబాద్ సభ కేవలం ఒక సాధారణ సమావేశం మాత్రమే కాదు. నాయకత్వ భవిష్యత్ రాజకీయ పయనానికి ఇది దిక్సూచిగా మారనుంది. ఇక్కడ లభించే ఆదరణ ఆధారంగానే రాష్ట్రస్థాయి వ్యూహాలు ఖరారవుతాయి. ప్రజల నుంచి వచ్చే స్పందన పార్టీ నాయకత్వానికి కొండంత బలాన్ని ఇస్తుంది. ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదిగే సత్తా ఉందో లేదో ఈ సభ రుజువు చేయనుంది. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త శక్తిగా ఆవిర్భవించడానికి ఇది తొలి పరీక్ష. కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి ఈ విజయం అత్యంత ఆవశ్యకం. రాబోయే కాలంలో ఎలాంటి రాజకీయ సమీకరణాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి. ఈ పరిణామాలు తెలంగాణ రాజకీయ దిశను మార్చే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రజా తీర్పు ఆధారంగానే భవిష్యత్ ఆధారపడి ఉంటుంది.

# తెలంగాణ అసెంబ్లీకి సమరం!

మొదటిపేజీ తరువాయి



విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. సభ ఎన్ని రోజులు నడవాలనే తుది అంశాన్ని మొదటి రోజు జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ భేటీలో నిర్ణయిస్తారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఈ విడత సమావేశాలు అత్యంత కీలకంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు బదులిచ్చేందుకు అధికార పక్షం తగిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది. ఉభయ సభల్లో చర్చల కోసం వివిధ శాఖల మంత్రులు తమ రికార్డులను ఇప్పటికే సిద్ధం చేసుకుంటున్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుతో పాటు కొత్త చట్టాల ఆమోదంపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించింది. గత సమావేశాల కొనసాగింపుగా ఈ విడత సభ తీవ్ర ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. మొదటి రోజు వ్యవహారాల అనంతరం పూర్తి కార్యకలాపాలపై స్పష్టత వస్తుంది. మొత్తం రాజకీయ వేడిని సభ ప్రతిబింబించనుంది. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా నిరసనలకు దారితీసిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారం సభలో ప్రధాన చర్చనీయాంశం కానుంది. కృష్ణా గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణ అంశంపై విపక్షాలు అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే అవకాశం ఉంది. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ఇప్పటికే వాగ్వాదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. జీవో తొంభై ఏడు రద్దు కోరుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలను విపక్షాలు ప్రస్తావించనున్నాయి. కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ కూడా ప్రధానంగా వినిపించనుంది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డిమాండ్లు రైతు సంక్షేమ పథకాల అమలు అంశాలు సభను కుదిపేయనున్నాయి. నిరుద్యోగుల సమస్యలపై చర్చ చేపట్టాలని విపక్షాలు సభాపతికి ప్రత్యేక నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రతిపక్ష నాయకులు పూర్తిస్థాయి గణాంకాలతో సభలోకి అడుగుపెట్టనున్నారు. గత పాలనలోని లోపాలను ఎత్తిచూపుతూ విపక్షాల దాడిని తిప్పికొట్టడానికి అధికార పక్షం సైతం ప్రత్యేక వ్యూహాలను రూపొందించుకుంది. శాసనసభ వేదికగా ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం రణరంగాన్ని తలపించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజా సమస్యలపై ఉభయ పక్షాలు పరస్పరం పోటాపోటీగా ఆరోపణలు గుప్పించుకునే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వినియోగం దాని నిర్వహణ తీరుపై అసెంబ్లీలో తీవ్రమైన చర్చ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలినినో ప్రభావం వల్ల ఏర్పడిన సమస్యలతో పాటు వర్షపాతం తగ్గుదల అంశాలు చర్చకు రానున్నాయి. హ్యామ్ రోడ్ల నిర్మాణం కోసం కేటాయించిన పనులు అమృత్ పథకం టెండర్లలో జరిగిన అవకతవకలపై విపక్షాలు ఆధారాలు సేకరించాయి. సింగరేణి సంస్థలో బొగ్గు నిల్వలు మాయం కావడంపై ప్రభుత్వాన్ని విచారించాలనే డిమాండ్లు తెరపైకి రానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు భూ కేటాయింపులు చేశారనే ఆరోపణలపై విపక్షాలు గట్టిగా ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ ఆరోపణలు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. హైదరాబాద్ లో హైడ్రా చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారం సభలో గందరగోళానికి దారితీసే అవకాశం కనిపిస్తోంది. ప్రజా ప్రతినిధుల భూముల జోలికి వెళ్లడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పారదర్శక పాలన కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని అధికార పక్షం బదులివ్వనుంది. ఈ అంశాలపై సమగ్ర నివేదికలతో ప్రభుత్వం సభకు హాజరుకానుంది. మాజీ మంత్రి హరీష్ రావు వ్యవహారంలో తెరపైకి వచ్చిన క్షుద్ర పూజల వివాదం సభలో దుమారం రేపనుంది. రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విపక్షం వాదిస్తోంది. ఈ వ్యవహారంపై అధికార పక్షం విచారణ కోరే యోచనలో ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన హఠాత్తుగా రద్దు కావడం వెనుక కారణాలను విపక్షాలు అసెంబ్లీలో ప్రస్తావించే అవకాశం ఉంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ అమలు తీరుపై కూడా విస్తృత స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అడుగడుగునా ప్రశ్నించేందుకు ప్రతిపక్ష పార్టీలు కసరత్తు పూర్తి చేశాయి. అధికార వర్గాలు కూడా విపక్షాల విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ధీటైన సమాధానాలతో సిద్ధమవుతున్నాయి. సభా నిబంధనల ప్రకారం చర్చలు నిర్వహించేందుకు స్పీకర్ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రాజకీయ విమర్శల యుద్ధం ఇప్పుడు నేరుగా అసెంబ్లీ వేదికపైకి చేరింది. రెండు పక్షాలు తగ్గేదే లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో ఈ సమావేశాలు అత్యంత ఆసక్తికరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రజా తీర్పు ఆధారంగా ఇరువర్గాలు తమ బలాన్ని ప్రదర్శించుకునేందుకు ఈ అవకాశాన్ని వాడుకోనున్నాయి. శాసనసభ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును తగ్గించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతమున్న ఇరవై ఐదు సంవత్సరాల వయోపరిమితిని ఇరవై ఒకటో సంవత్సరానికి కుదించాలని కేంద్రాన్ని కోరుతూ సభలో ప్రత్యేక తీర్మానం చేయనున్నారు.

# రూ.40 కోట్ల టెండర్.. రూ.2.5 కోట్ల ముడుపులు?

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి శాఖకు ఉన్నతాధికారిణిగా నియమితులయ్యారు. ఆ శాఖకు భారీగా నిధులు కేటాయింపులు ఉండటంతో ఆమె సంపాదన మరింత విస్తరించింది. ప్రభుత్వ శాఖలో చేపట్టే రకరకాల అభివృద్ధి పనులకు నిబంధనలతో సంబంధం లేకుండా టెండర్లను తమ కిష్టమైన సంస్థకు కట్టబెట్టే పద్ధతిని ప్రారంభించారు. టెండర్ దక్కించుకునే సదరు సంస్థకు, సదరు అధికారికి మధ్య ఫెవికాల్ బంధం ఏర్పడింది. ఒక ఏడీ స్థాయి అధికారి వీరి మధ్య ప్రధాన సూత్రధారిగా పని చేశారు. కాంట్రాక్టు నిబంధనల రూపకల్పన నుంచి బిల్లుల చెల్లింపు వరకు ప్రతి ఫైలును ఆయనే దగ్గరుండి నడిపించారు. గులాబీ ప్రభుత్వంలో మొదలైన ఈ దోపిడీ నెట్‌వర్క్ ఎక్కడా ఆగకుండా నిరంతరాయంగా కొనసాగింది. గులాబీ పార్టీ హయాంలో ఒక ప్రైవేటు సంస్థకు ఆమె ఏకంగా 40 కోట్ల రూపాయల విలువైన భారీ టెండర్ దక్కేలా చూశారు. అర్హత ఉన్న మిగిలిన కంపెనీలను పక్కనపెట్టి కేవలం ఆ ఒక్క సంస్థకే ప్రాధాన్యం ఇచ్చారు. 40 కోట్ల విలువైన పనులను దక్కించుకున్నందుకు ప్రతిఫలంగా ఆ ప్రైవేటు సంస్థ భారీగా లంచాలు ముట్టజెప్పింది. ఈ కాంట్రాక్టు ద్వారా వచ్చిన అక్రమ లాభాల నుంచి ఆ మహిళా అధికారికి ఏకంగా 2.5 కోట్ల రూపాయల కమీషన్ ముట్టింది. పన్నుల శాఖ నిఘా పడకుండా ఉండేందుకు 2.5 కోట్ల రూపాయలను రెండు విడతలుగా చెల్లించారు. మొదటి విడతలో 1.25 కోట్ల నగదు, రెండో విడతలో 1.25 కోట్ల నగదు రూపంలో ముట్టజెప్పినట్లు సమాచారం. ఆన్‌లైన్ లావాదేవీలు కాకుండా సూట్ కేసుల రూపంలో నగదు బట్వాడా జరిగింది. బ్యాంకింగ్ నిఘా సంస్థలు పసిగట్టకుండా పకడ్బందీగా నగదును ఆమె రహస్య స్థావరాలకు తరలించారు. ప్రతి పనికి 6 శాతం నుంచి 10 శాతం వరకు కమీషన్ వసూలు చేయడం ఆనవాయితీగా మార్చారు. పాలన మారినా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ మహిళా అధికారి హవా మాత్రం ఏమాత్రం తగ్గలేదు. సాధారణంగా ప్రభుత్వం మారినప్పుడు కీలక శాఖల అధికారుల బదిలీలు వేగంగా జరుగుతాయి. ఆశ్చర్యకరంగా ఆమెను ఆ శాఖ నుంచి బదిలీ చేసే సాహసం ఏ ప్రభుత్వం చేయలేకపోయింది. కాంగ్రెస్ హయాంలో కూడా అదే ప్రైవేటు సంస్థకు తిరిగి కొత్త కాంట్రాక్టులు దక్కేలా పావులు కదిపారు. గతంలో ఇచ్చిన 40 కోట్ల కాంట్రాక్టు మాదిరిగానే కొత్తగా మరో 50 కోట్ల రూపాయల ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఏ ప్రభుత్వ పెద్దలు అధికారంలో ఉన్నా వారిని ప్రసన్నం చేసుకోవడంలో ఆమె దిట్టగా మారారు. కాంట్రాక్టర్ సంస్థతో ఉన్న ముందస్తు ఒప్పందం ప్రకారం కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన పైరవీలు కొనసాగుతున్నాయి. కింది స్థాయి సిబ్బందికి అనుమానం రాకుండా పకడ్బందీ ప్రణాళికతో ఫైళ్లను ఆమోదింపజేస్తున్నారు. వ్యవస్థను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ ఇరు ప్రభుత్వాల ముఖ్యులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ మొత్తం అక్రమ లావాదేవీలన్నీ సాధారణ ఫోన్ కాల్స్ కాకుండా కేవలం వాట్సాప్ కాల్స్ ద్వారానే సాగాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ కాల్ డేటా రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డారు. వాట్సాప్ ద్వారానే టెండర్ షరతుల మార్పులు, కమీషన్ల లెక్కింపు పూర్తి చేశారు. 2.5 కోట్ల రూపాయల లెక్కలతో పాటు రాబోయే 50 కోట్ల ప్రాజెక్టు కమీషన్ల బేరసారాలు కూడా చాటింగ్‌ల ద్వారానే నడిచాయి. కింది స్థాయిలోని ఒక ఏడీ అధికారి మధ్యవర్తిగా ఉంటూ కాంట్రాక్టర్ల నుంచి నగదును మహిళా అధికారిణి బినామీలకు చేరవేశారు. టెక్నాలజీ భద్రతను అడ్డం పెట్టుకుని నిఘా సంస్థల కన్నుగప్పడంలో ఆమె పూర్తి విజయం సాధించారు. ప్రభుత్వ సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తులకు చేరవేస్తూ అంతర్గత టెండర్ డాక్యుమెంట్లను ముందే లీక్ చేశారు. సాంకేతికతను ఆయుధంగా చేసుకుని వ్యవస్థలను మోసగిస్తూ అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించారు.s

# ఓ వేపచెట్టు.. రెండు శవాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల పరిధిలోని ఎర్రగడ్డ తండాలో ఒక చిన్న వేపచెట్టు వివాదం పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ గ్రామంలో వెంకటేశ్వర్లు, భూక్య సైదా నివాసాలు పక్కపక్కనే ఉన్నాయి. సరిహద్దులో ఉన్న వేపచెట్టు యాజమాన్య హక్కులపై గడచిన పాతిక సంవత్సరాల కాలంగా రెండు కుటుంబాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతోంది. చిన్న కొమ్మ రాలినా, ఆకులు పడినా నిత్యం ఘర్షణలు జరిగేవి. పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదు. తరతరాలుగా పెరిగిన ఈ పగ క్రమంగా విద్వేషంగా మారింది. ఆ చెట్టు ఉన్నంత కాలం గొడవలు ఆగవని భావించిన వెంకటేశ్వర్లు, ఎవరికీ చెప్పకుండా వేపచెట్టును పూర్తిగా నరికించాలని నిర్ణయం తీసుకున్నాడు. కూలీలను పిలిపించి వేపచెట్టు కొమ్మలను నరికించే పని మొదలుపెట్టాడు. ఆ దృశ్యం చూసిన సైదా కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆగ్రహం కట్టలు తెంచుకుంది. శనివారం ఉదయం జరిగిన ఈ పరిణామం ఊహించని రక్తపాతానికి నాంది పలికింది. శాంతియుతంగా పరిష్కరించుకోవాల్సిన చిన్న సమస్య క్షణికావేశంతో ప్రాణాంతక ఘర్షణగా మారింది. రెండు కుటుంబాల మధ్య నెలకొన్న వైరం తండాలో తీవ్ర ఉద్రిక్తతను పెంచింది. చెట్టు నరికివేత సమాచారం అందుకున్న సైదా కుమారుడు రాము తీవ్ర కోపంతో వెంకటేశ్వర్లు వద్దకు చేరుకున్నాడు. తమ స్థలంలో ఉన్న చెట్టును ఎలా నరికిస్తావంటూ నిలదీశాడు. వెంకటేశ్వర్లు కూడా వెనక్కి తగ్గకుండా కటువుగా సమాధానమిచ్చాడు. మాటామాటా పెరిగి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఆగ్రహంతో ఊగిపోయిన రాము సమీపంలో ఉన్న గొడ్డలిని చేతుల్లోకి తీసుకున్నాడు. క్షణికావేశంలో వెంకటేశ్వర్లు తలపై బలంగా వేటు వేశాడు. ఆ తీవ్ర దాడికి తట్టుకోలేక వెంకటేశ్వర్లు రక్తపు మడుగులో అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. అప్పటివరకు జరిగిన గొడవ ఒక్కసారిగా రక్తపాతానికి దారితీయడంతో చుట్టుపక్కల వారు భయంతో వణికిపోయారు. 25 ఏళ్ల వైరం ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. గొడవ జరుగుతున్న తీరును దూరం నుంచి చూసిన సైదా పరుగున అక్కడికి వచ్చాడు. కుమారుడిని వారించేందుకు తీవ్ర ప్రయత్నం చేశాడు. వెంకటేశ్వర్లు ప్రాణాలు కోల్పోవడం చూసి నిశ్చేష్టుడయ్యాడు. ఆ సమయంలో జరిగిన దారుణం తండా చరిత్రలోనే అత్యంత హేయమైన చర్యగా నిలిచింది. రాము కళ్లలో కేవలం కోపం, భయం తప్ప మానవత్వం కనిపించలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న తండ్రి సైదా, కొడుకు రామును నిలువరించే ప్రయత్నం చేశాడు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని చూసిన రాము తనను తాను రక్షించుకోవడానికి ఒక కుట్ర ఆలోచించాడు. వెంకటేశ్వర్లు చేసిన దాడిలోనే తన తండ్రి మరణించాడని చిత్రీకరిస్తే తాను సులభంగా కేసు నుంచి తప్పించుకోవచ్చని భావించాడు. ఆ క్రూరమైన ఆలోచనతో రాము స్వయంగా కన్నతండ్రి సైదాపైనే గొడ్డలితో విచక్షణా రహితంగా దాడికి తెగబడ్డాడు. సైదా తలపై, శరీర భాగాలపై గొడ్డలితో తీవ్రంగా గాయపరిచాడు. రక్తపు మడుగులో పడిపోయిన సైదా కాసేపట్లోనే ప్రాణాలు కోల్పోయాడు. కన్నతండ్రి అని కూడా చూడకుండా స్వార్థం కోసం పొట్టనబెట్టుకున్న తీరు స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఒకే చోట రెండు మృతదేహాలు పడి ఉండటం చూసి గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. వేపచెట్టు వివాదం చివరకు ఇద్దరు పెద్ద మనుషుల ప్రాణాలను బలితీసుకుంది. రాము చేసిన ఈ ఘాతుకం తండాలో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చింది. నేరం నుంచి తప్పించుకోవడానికి సొంత తండ్రినే చంపిన రాము దుర్మార్గం అందరినీ నివ్వెరపరిచింది. రెండు హత్యలు జరిగిన విషయం తండా అంతటా దావానలంలా వ్యాపించింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాము చేసిన దారుణమైన పనిని తెలుసుకున్న స్థానికులు ఆగ్రహోదగ్రులయ్యారు. నేరానికి పాల్పడిన రాముపై దాడి చేసేందుకు జనం ప్రయత్నించారు. భయపడిన రాము తన ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. కోపోద్రిక్తులైన ప్రజలు రాము ఇంటిపై రాళ్లతో దాడి చేయడం ప్రారంభించారు. పరిస్థితి పూర్తిగా అదుపుతప్పడంతో కొందరు పోలీసులకు సమాచారం అందించారు. మేళ్లచెరువు పోలీసులు హుటాహుటిన ఎర్రగడ్డ తండాకు చేరుకున్నారు. అప్పటికే వందలాది మంది గ్రామస్తులు ఆందోళన చేస్తూ రాము ఇంటిని చుట్టుముట్టారు. నిందితుడిని తమకు అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. గ్రామస్తుల ఆగ్రహం అంతకంతకూ పెరిగిపోయింది. శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు అదనపు బలగాలను రప్పించాల్సి వచ్చింది. తండాలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దే క్రమంలో మేళ్లచెరువు సబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి ఆందోళనకారులను నిలువరించేందుకు తీవ్రంగా శ్రమించారు. పోలీసుల హెచ్చరికలను పట్టించుకోని కొందరు వ్యక్తులు పోలీసులపైకి రాళ్లు విసిరారు. ఈ రాళ్ల దాడిలో ఒక రాయి ఎస్సై తలకు బలంగా తగలడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. తల నుంచి రక్తం కారడంతో పోలీసులు వెంటనే ఆయనను వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చేర్చి వైద్యులు చికిత్స అందించారు. అదనపు పోలీసు బలగాలు రంగంలోకి దిగి గ్రామస్తులను చెదరగొట్టాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చిన అనంతరం పోలీసులు నిందితుడు రామును అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో పికెటింగ్ ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ ఘటనతో ఎర్రగడ్డ తండాలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పాతిక సంవత్సరాల క్రితం మొదలైన ఒక సాధారణ వేపచెట్టు వివాదం రెండు కుటుంబాలను పూర్తిగా నాశనం చేసింది. రెండు కుటుంబాలకు ఆధారమైన ఇద్దరు పెద్ద దిక్కులు ఒకే రోజు శవాలుగా మారారు. క్షణికావేశం, అహంకారం ఎంతటి వినాశనానికి దారితీస్తాయో ఈ ఘటన స్పష్టం చేసింది. తండ్రిని కోల్పోయిన కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరవుతున్నాయి. కన్నతండ్రినే హతమార్చిన నిందితుడు రాముపై పోలీసులు హత్య కేసులు నమోదు చేశారు. పోలీసులపై దాడికి పాల్పడిన పలువురు గ్రామస్తులపై కూడా కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రశాంతంగా ఉండే గిరిజన తండాలో ఈ దుర్ఘటన శాశ్వత విషాదాన్ని మిగిల్చింది. స్వార్థం, క్రూరత్వం మనుషులను ఏ స్థాయికి దిగజారుస్తాయో ఈ ఉదంతం నిరూపించింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ విషాదం హెచ్చరిస్తోంది. వేపచెట్టు సాక్షిగా జరిగిన ఈ జంట హత్యలు స్థానికులను ఇప్పటికీ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.



## బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

**కొత్తగూడెం లీగల్ :: విశాల భారతి ;** కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ అడ్వకేట్లు గాజుల రామమూర్తి, షాజహాన్ పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గాజుల రామమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా విద్యకు దూరమవడంతో పాటు శారీరక, మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.షాజహాన్ పర్వీన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు.విద్యార్థులు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలు, న్యాయ సహాయ సేవల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని న్యాయవాదులు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, పెసరమిల్లి నాగేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షానాజ్ బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లాలు, ఉపాధ్యాయుడు దేవీలాల్, విద్యార్థినులు పాల్గొన్నారు.




## ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి.. చలో ఢిల్లీకి తరలిరండి

- దేశంలో మార్పు కోసం సెప్టెంబర్ 1న బద్లావ్ జరూరీ హై మహాసభ
- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు




**కురవి, విశాలభారతి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలో మార్పు తీసుకురావడానికి సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తామని హామీలు ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, పన్నెండేళ్లు గడుస్తున్నా ధరలను అదుపు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను నమ్మించి, అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు మొండిచేయి చూపించారని మండిపడ్డారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లోకి నెట్టివేసి పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతూ ధనికులు మరింత ధనవంతులుగా, పేదలు మరింత పేదలుగా మారే పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సృష్టించిందని నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన కేంద్రం, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. వైద్య విద్యార్థుల ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థలను అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే సంస్థలుగా మార్చి, ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారాన్ని కాపాడుకునేందుకు రాజకీయ పార్టీలను ప్రలోభాలకు గురిచేయడం, రాజ్యాంగ మూల సూత్రాలను మార్చే కుట్రలు చేయడం వంటి చర్యలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం యువత, రైతులు, కార్మికులు, మహిళలు ఉద్యమబాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, దేశంలో మార్పు కోసం సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న "బద్లావ్ జరూరీ హై" మహా ఆందోళన కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, కురవి గ్రామ కార్యదర్శి తురక రమేష్, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను ప్రేమిద్దాం – తెలుగు సంస్కృతిని కాపాడుదాం!

**తెలుగు భాషా దినోత్సవ వేడుకలు**



**పాల్వంచ విశాల భారతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి మాట్లాడుతూ ...తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మాతృభాష పట్ల గౌరవం మరియు అభిమానం పెంపొందించుకోవాలని సూచించారు. తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలుగు విభాగాధిపతి డాక్టర్ శెట్టి స్వరూప రాణి మాట్లాడుతూ ...గిడుగు వెంకట రామమూర్తి గారి భాషా సేవలను, తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వివరించారు. విద్యార్థులు తెలుగు భాషను దైనందిన జీవితంలో విస్తృతంగా ఉపయోగిస్తూ, దాని వైభవాన్ని భావితరాలకు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకుడు ఈ శ్రీను, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి అరుణ కుమారి డాక్టర్ బి కొండలరావు డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ నియాజ్ పర్వీన్ డాక్టర్ ఎన్ శ్రీదేవి సౌమ్య దీపిక విమల హారిక ధర్మారావు రాజ్ కుమార్ హెచ్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తెలుగు భాష పట్ల తమ అభిమానం చాటుకున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**పాల్వంచ విశాల భారతి (ఆగస్టు 29):** పాల్వంచ పట్టణం ఒద్దుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్పోర్ట్స్ డే (జాతీయ క్రీడా దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాణి మిర్యాల మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఆటలు పిల్లల శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం, దృఢత్వం, చురుకుదనం, మానసిక వికాసం, ఒత్తిడి నివారణ, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, స్నేహబంధం పెంపొందడంతో పాటు ఓటమిని స్వీకరించడం అలవడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం జోన్ ఏ.జీ.యం శ్రీ వీరన్న మాట్లాడుతూ, భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసి క్రీడారంగంలో ఎనలేని సేవలు అందించిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిత్య జీవితంలో ఆటలు ఆడటం వల్ల పోటీతత్వం, ఆరోగ్యం, ఐకమత్యం పెరుగుతాయని చెప్పారు. ఏడు పెంకుల ఆట, తొక్కుడు బిళ్ళ, తాడులాగుడు, కర్రాబిళ్ళ వంటి సాంప్రదాయ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం చేకూరుతుందని, అయితే ప్రస్తుతం పిల్లలు ఫోన్లు వాడటం, ఫోన్లలో ఆటలు ఆడటం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయాన్ని ఆటల కోసం కేటాయించాలని ఆయన సూచించారు.

## ప్రతి ఒక్క ఓటు కూడా ఎంతో విలువైనది

**ఏ ఒక్క ఓటు పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి- కొత్వాల**

**పాల్వంచ విశాల భారతి:** ప్రతి ఒక్క ఓటు కూడా ఎంతో విలువైనదని, ఏ ఒక్క ఓటు కూడా పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డి.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఓటర్ల జాబితా సవరణ (సర్2) లో భాగంగా శనివారం పాత పాల్వంచ లోని 78, 79 పోలింగ్ బూతులలో ఓటర్లకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఏ లతో పాటు కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి లు పాల్గొని ఓటర్లకు వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఓటర్ల నమోదుల సర్ ఫేజ్ 2 కీలకమైనదని, బి.ఎల్.ఓ తో పాటు బి.ఎల్.ఏ లు విధిగా పాల్గొని, సమాచారం లేని ఓటర్ల వివరాలు తెలపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని కోత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ లు చందార్కర్, రచ్చా వరుణ్, బి.ఎల్.ఏ లు షేక్ ఖాజమియా, మసనం శరత్, కొత్తగూడెం కార్పొరేషన్ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వాసుమల్ల సుందర్ రావు, 46 వ డివిజన్ సిపిఐ ఇంఛార్జి షేక్ అబ్దుల్ రహ్మాన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యాకూబ్, సయ్యద్ కరీం, గడదేశి ప్రభాకర్, బూసి శ్రీను, యాటా నాని, బాబి, గుడపాటి నాగేశ్వరరావు, కట్టా శ్రీను , తదితరులు పాల్గొన్నారు.







రాయపోలులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు
- దుర్వాసన, దోమలు, స్వైర్య విహారం
- దెబ్బతిన్న డ్రైనేజీ లైన్లు
- పట్టించుకోని అధికారులు

విశాల భారతి ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది. దీనివల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మురికి నీటి వల్ల పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తుంది. ఈ నీటిలో దోమలు, ఈగలు పెరుగుతున్నాయి. దీని వల్ల అనారోగ్యాలకు గురవుతున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయపోలు గ్రామంలోని 7వ వార్డులో డ్రైనేజీ పొంగి రోడ్డుపై ప్రవేశిస్తుందని పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సరి చేయాలని ఆరు నెలలు గడుస్తున్న మరమ్మత్తులు చేయడంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ఘోరంగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిచయం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు.

డ్రైనేజీ పొంగి ప్రవేశిస్తున్న పట్టించుకోరా...? : మేకల రవీందర్

రాయపోలు గ్రామ పరిధిలోని 7 వ వార్డులో డ్రైనేజీ పొంగి స్థానికులు మేకల రవీందర్ ఆరోపించారు. రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు గ్రామపంచాయతీ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన పాపాన పోలేదు. ప్రతిరోజు మురుగునీటి లోనిచ్చే వెళ్ళాల్సి వస్తుంది. రోడ్డుపై మురుగునీరు కారణంతో దుర్గంధం చేసి దోమలు, ఈగలు స్వైర్య విహారం చేస్తున్నాయి. ప్రజలు అంటు రోగాల బారిన పడకముందే గ్రామ పంచాయతీ అధికారులు స్పందించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు.

విశాల భారతి Main Edition Page 4 18 Aug 2026
For Advertisement Call +91 99121 62531

## విశాల భారతి న్యూస్‌కు స్పందన

- డ్రైనేజీ సమస్యలు తీర్చిన అధికారులు
- సంతోషం వ్యక్తం చేసిన కాలనీవాసులు మేకల రవీందర్

**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో 7వార్డులో డ్రైనేజీ మురికి నీటి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు మేకల రవీందర్ ఫిర్యాదు చేశారు. అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న డ్రైనేజీ పనులను పూర్తి చేసినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ స్కూళ్లకు సర్కార్ షాక్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పటిష్టమైన చర్యలు ప్రారంభించింది. ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి పాఠశాల విద్యాశాఖ సరికొత్త సాంకేతిక వేదికను తీర్చిదిద్దింది. క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న గందరగోళాన్ని నివారించడానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటైంది. గతంలో ప్రైవేట్ యాజమాన్యాల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయడం అధికారులకు కష్టంగా ఉండేది. జిల్లా విద్యాశాఖ అధికారుల వద్దకు వెళ్లి నేరుగా ఫిర్యాదు చేయడం సాధారణ ప్రజలకు ఎంతో శ్రమతో కూడుకున్న పనిగా మారింది. వ్యయప్రయాసల కోర్చి కార్యాలయాల చుట్టూ తిరగలేక ఎంతోమంది మౌనంగా భరించేవారు. పాఠశాలల్లో పిల్లలకు ఇబ్బంది కలుగుతుందనే భయంతో మిన్నకుండిపోయేవారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన ప్రభుత్వం సులభతర పరిష్కారాన్ని రూపొందించింది. ప్రజలకు మరింత చేరువయ్యేలా డిజిటల్ మాధ్యమాన్ని విద్యాశాఖ ఆధునీకరించింది. నూతన వ్యవస్థ ద్వారా ఎవరైనా ఇంటివద్ద నుంచే వినతులు పంపవచ్చు. ప్రజా బాహుళ్యంలో నెలకొన్న అసంతృప్తిని తొలగించడానికి ప్రభుత్వం పటిష్ట చర్యలకు దిగింది. పరిపాలనలో జవాబుదారీతనం తీసుకురావడమే ధ్యేయంగా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. విద్యావ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు ఈ విధానం తోడ్పడుతుంది. ప్రైవేట్ స్కూల్ కంప్లైంట్ మానిటరింగ్ సిస్టమ్ అనే పోర్టల్ ద్వారా వ్యవస్థను ప్రజలకు పూర్తి స్థాయిలో అనుసంధానించారు. దీనిని క్లుప్తంగా పీఎస్‌సీఎంఎస్ అని పిలుస్తారు. దీని ద్వారా సామాన్య పౌరులు సైతం ప్రభుత్వానికి వినతులు సమర్పించవచ్చు. ప్రైవేట్ విద్యాసంస్థల నియంత్రణకు విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఈ లింక్‌ను పొందుపరిచారు. కంప్యూటర్ లేదా స్మార్ట్‌ఫోన్ ద్వారా దీనిని సులభంగా వినియోగించవచ్చు. అధికారిక పోర్టల్ తెరిచిన తర్వాత ఆన్‌లైన్ సేవల విభాగంలోకి ప్రవేశించాలి. అక్కడ వినియోగదారుడు తమ వ్యక్తిగత మొబైల్ నంబరును నమోదు చేయాలి. ఆ వెంటనే నమోదు చేసుకున్న నంబరుకు వన్‌టైమ్ పాస్‌వర్డ్ వస్తుంది. ఆ సంఖ్యను ధ్రువీకరించిన తర్వాత ఫిర్యాదు నమోదు పుట తెరుచుకుంటుంది. అక్కడ విద్యార్థి లేదా పాఠశాల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలి. ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేలా సరళమైన రీతిలో నిబంధనలు తీర్చిదిద్దారు. సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్నవారు కూడా తేలికగా వాడేలా దీనిని రూపొందించారు. సమస్యను వర్గాల వారీగా నమోదు చేసే అవకాశం కల్పించారు. దీనితో అధికారులు సత్వరమే స్పందించేందుకు వీలు కలుగుతుంది. ఈ పోర్టల్ ద్వారా అనేక రకాల సమస్యలపై విద్యాశాఖకు ఫిర్యాదులు చేసే వీలుంది. ప్రధానంగా పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన పరిమితికి మించి వసూలు చేసే అదనపు ఫీజులపై తెలియజేయవచ్చు. టెక్నో, కాన్సెప్ట్, ఒలింపియాడ్, ఐఐటీ ఫౌండేషన్ వంటి వివిధ పేర్లతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తాలు లాక్కుంటున్నారు. ప్రత్యేక తరగతుల పేరిట దోపిడీకి పాల్పడే యాజమాన్యాల వివరాలు సమర్పించవచ్చు. పుస్తకాలు, యూనిఫాంలు, టైలు, బూట్లు కేవలం పాఠశాలలోనే కొనాలని ఒత్తిడి తెచ్చే వారిపై చర్యలు కోరవచ్చు. ఫీజుల రసీదులు సరిగ్గా ఇవ్వని సంస్థల వివరాలు అందించవచ్చు. ప్రవేశాల సమయంలో అనధికారికంగా తీసుకునే విరాళాలపై వినతులు ఇవ్వవచ్చు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు మార్చే పాఠశాలల సమాచారం చేరవేయవచ్చు. ఫీజు నియంత్రణ చట్టాలను అతిక్రమించే విద్యాసంస్థలపై నేరుగా చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. అధిక ఫీజుల భారాన్ని నివారించి సామాన్యులకు ఊరట కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం. విద్యను వ్యాపారంగా మార్చిన సంస్థల వివరాలను విద్యాశాఖ సేకరిస్తుంది. మౌలిక సదుపాయాల కొరత, భద్రతా ప్రమాణాల లేమిపై కూడా ఆన్‌లైన్‌లో పిటిషన్ దాఖలు చేయవచ్చు. తరగతి గదుల్లో సరైన గాలి, వెలుతురు లేకపోవడంపై అధికారులకు రాయవచ్చు. పరిశుభ్రమైన తాగునీటి వ్యవస్థ లేకపోవడంపై వినతులు పంపవచ్చు. బాలికలకు, బాలురకు వేర్వేరుగా శుభ్రమైన మరుగుదొడ్లు కల్పించని పాఠశాలలపై చర్యలు కోరవచ్చు. అగ్నిమాపక భద్రతా పరికరాలు, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై సమాచారం అందించవచ్చు. పాఠశాల ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాలు లేకపోవడంపై పిటిషన్ ఇవ్వవచ్చు. స్కూల్ బస్సుల్లో భద్రతా లోపాలు, విద్యార్థులపై నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలను చేర్చవచ్చు. నిబంధనలను పాటించకుండా పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకునే సంస్థలపై వివరణ కోరవచ్చు. విద్యార్థుల మానసిక, శారీరక భద్రతకు విఘాతం కలిగించే చర్యలపై గళమెత్తవచ్చు. ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు లేని బడుల స్థితిగతులను అధికారుల పరిశీలనకు పంపవచ్చు. పిల్లల క్షేమమే ప్రథమ ప్రాధాన్యంగా పరిగణించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. భద్రతా నిబంధనలు గాలికొదిలేసే యాజమాన్యాలకు అడ్డుకట్ట పడుతుంది. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసే సమయంలో ఆధారాలను సులభంగా జతచేయవచ్చు. పాఠశాల జారీ చేసిన తప్పుడు రసీదులు, చెల్లింపు పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. మౌలిక వసతుల లోపాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు జతచేసే సదుపాయం ఉంది. వివరాలు సమర్పించిన వెంటనే వ్యవస్థ ఒక ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ నంబరును కేటాయిస్తుంది. ఈ గుర్తింపు సంఖ్య సహాయంతో దరఖాస్తు ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చు. విచారణ ఏ దశలో ఉంది, ఏ అధికారి పరిశీలిస్తున్నారు అనే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. జిల్లా విద్యాశాఖ అధికారి లేదా మండల విద్యాశాఖ అధికారి స్థాయిల్లో విచారణ జరుగుతుంది. విచారణ పూర్తయిన తర్వాత తీసుకున్న చర్యల వివరాలు పోర్టల్‌లో కనిపిస్తాయి. దీనివల్ల ఫిర్యాదుదారులకు పూర్తి భరోసా, పారదర్శకత లభిస్తాయి. అధికారుల బాధ్యతారాహిత్యాన్ని అరికట్టేందుకు ఇది సహాయపడుతుంది. నిర్దిష్ట కాలపరిమితిలో సమస్య పరిష్కారమయ్యేలా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారు. ఆధునిక సాంకేతికతతో కూడిన పారదర్శక విధానం తల్లిదండ్రులకు కొండంత అండగా నిలుస్తుంది. ఈ సరికొత్త విధానం ద్వారా తెలంగాణ పాఠశాల విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. పాఠశాల యాజమాన్యాల అక్రమాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడానికి ఈ వ్యవస్థ ఉపకరిస్తుంది. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తప్పు చేసిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటారు. నిబంధనలు పాటించని బడుల గుర్తింపు రద్దు చేయడం లేదా భారీ జరిమానాలు విధించడం జరుగుతుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు తమ గళాన్ని నేరుగా ప్రభుత్వానికి వినిపించే వేదిక ఇది. ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఇది నిజమైన రక్షణ కవచం.

# 73 లక్షల ఓట్లు డేంజర్‌లోనా?

**మొదటిపేజీ తరువాయి**

హక్కును కోల్పోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు సమగ్ర వివరాలతో కూడిన లేఖ రాశారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న తనిఖీల పద్ధతిలోని లోపాలను రేవంత్ రెడ్డి ఎత్తిచూపారు. ప్రస్తుతం నిర్ణయించిన నిబంధనలు సాధారణ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. క్లెయిమ్‌లు దాఖలు చేయడానికి నిర్దేశించిన గడువును నాలుగు వారాలు పొడిగించాలని లేఖలో విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయి అధికారులు చేపట్టిన గణాంకాల వివరాలను ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. మొత్తం 3.38 కోట్ల ఓటర్లలో 73.39 లక్షల మంది పేర్లను తప్పుల జాబితాలో చేర్చారు. మొత్తం ఓటర్లలో ఇది ఏకంగా 21.7 శాతం మేర ఉంటోంది. ఈ భారీ సంఖ్యలోని ఓట్లను ఏఎస్డీడీ కేటగిరీ కింద వర్గీకరించడం విస్మయం కలిగిస్తోంది. ఈ జాబితాలోని 73.39 లక్షల ఎంట్రీలలో 62 శాతం మందిని శాశ్వతంగా ఇల్లు వదిలి వెళ్లినవారిగా నమోదు చేశారు. అంటే సుమారు 45.19 లక్షల మంది పౌరులు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయినట్లు అధికారులు తేల్చారు. క్షేత్రస్థాయి పరిశీలనలు సరిగ్గా జరగకపోవడం వల్లే ఇంత పెద్ద మొత్తంలో పేర్లు తొలగింపు



జాబితాలోకి వెళ్లాయి. సాధారణంగా ఉద్యోగాల రీత్యా పనుల కోసం స్వల్పకాలికంగా బయటకు వెళ్లే వారిని కూడా వలస వెళ్లినట్లు పరిగణించడం చాలా పొరపాటు. పక్కా ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓట్లను తొలగించడం వల్ల అర్హులైన పౌరుల హక్కులు దెబ్బతింటాయి. అర్హులైన ఓటర్లందరికీ న్యాయం జరిగేలా ఎన్నికల సంఘం వెంటనే పకడ్బందీ పునఃసమీక్ష జరపాలని రేవంత్ రెడ్డి గారు కోరారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానం తీవ్రమైన సమస్యలకు దారితీస్తోంది. అధికారులు ఇళ్లకు వెళ్లిన సమయంలో పౌరులు పనుల నిమిత్తం బయటకు వెళ్లినా, ఊళ్లకు వెళ్లినా వారిని వలసదారులుగా నమోదు చేస్తున్నారు. కేవలం అద్దె ఇల్లు మారిన వారిని కొత్త చిరునామాలో నమోదు చేయకుండా పాత చిరునామాలోని ఓటు తొలగిస్తున్నారు. కొత్త నివాసంలో ఓటు హక్కు కల్పించకుండా పాత ఓటు తీసివేయడం సహజ న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం. ముఖ్యంగా రాజధాని పరిధిలోని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఈ తరహా నోటీసులు వేల సంఖ్యలో జారీ అయ్యాయి. పట్టణ ప్రాంతాల్లో నివసించే శ్రామికులు, ఉద్యోగులు తరచూ నివాసాలు మారుతుంటారు. అటువంటి వారి వాస్తవ పరిస్థితిని గుర్తించకుండా నేరుగా ఓటు తొలగింపు జాబితాలో చేర్చడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. అర్హులైన పౌరుల పేర్లు గల్లంతు కాకుండా ఉండేందుకు సరైన విచారణ పద్ధతులు అవసరం. పారదర్శకత లోపించడం వల్ల లక్షలాది మంది అర్హులైన సాధారణ ఓటర్లు తమ ప్రాథమిక హక్కును కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఓటర్ల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని స్పష్టమైన డిమాండ్లను ఎన్నికల సంఘం ముందుంచారు. సెప్టెంబర్ 16తో ముగిసే అభ్యంతరాల సమర్పణ గడువును మరో నాలుగు వారాలు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సమీప భవిష్యత్తులో ఎలాంటి సాధారణ ఎన్నికలు లేనందున గడువు పెంపు వల్ల ఎలాంటి ఇబ్బంది కలగదు. అధికారులు జారీ చేసే నోటీసులకు స్పందించడానికి ఓటర్లకు ప్రస్తుతం కేవలం ఒక వారం వ్యవధి మాత్రమే ఇస్తున్నారు. పత్రాలు సమర్పించడానికి ఈ సమయం ఏమాత్రం సరిపోదు కాబట్టి వ్యవధిని 3 నుంచి 4 వారాలకు పెంచాలి. నియోజకవర్గాల్లో పౌరులకు సాంకేతిక సాయం అందించడానికి బూత్ స్థాయిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను గ్రామ సభలు, పట్టణ వార్డు సమావేశాలలో బహిరంగంగా చదివి వినిపించాలి. దీనివల్ల జాబితాలో ఎవరి పేర్లు ఉన్నాయో, ఎవరి పేర్లు తొలగించారో స్థానిక ప్రజలకు స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి పారదర్శక చర్యల ద్వారా మాత్రమే సాధారణ ఓటర్లలో నెలకొన్న ఆందోళనలను, అపోహలను తొలగించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వినతిపత్రంలో వెల్లడించారు. ధ్రువీకరణ పత్రాల నిబంధనలు, పాలనాపరమైన సమస్యలను సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన లేఖలో విశ్లేషించారు. ఎన్నికల సంఘం ఇటీవల ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను తిరస్కరించడం వల్ల పౌరులకు ఇబ్బందులు పెరిగాయి.

## నాటు సారాపై పోలీసుల ఉక్కుపాదం

**1600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం.. నాటు సారా తయారీదారు అరెస్ట్**

**కురవి విశాల భారతి :** కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్యా తండా గ్రామ శివారులో గుట్టల్లో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు కురవి ఎస్సై వి. జయకుమార్, పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. జగ్యా తండాకు చెందిన బానోత్ రెడ్డి తండ్రి భాన్యా, వయస్సు 30 సంవత్సరాలు, గుట్టల్లో నాటు సారా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అక్కడ 8 డ్రమ్ముల్లో ఉన్న మొత్తం 1600 లీటర్ల బెల్లం పానకం విలువ రూ.80 వేలు, అలాగే 10 లీటర్ల కాచిన సారా విలువ రూ.4 వేలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బెల్లం పానకాన్ని డ్రమ్ములతో సహా ధ్వంసం చేశారు. ఈ ఘటనపై ముద్దాయిపై క్రైం నంబర్ 169/2026 కింద తెలంగాణ ఎక్సైజ్ చట్టంలోని 7(ఎ) రెడ్ విత్ 8(ఈ) సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతిభావంతులను ప్రోత్సహించడమే పద్మశాలి సంఘం లక్ష్యం

**అధ్యక్షులు - మంద జగన్**




**సికింద్రాబాద్, విశాల భారతి :** ప్రతిభావంతులను ప్రోత్సహించడమే పద్మశాలి సంఘం లక్ష్యమని అధ్యక్షులు మంద జగన్ తెలిపారు. కరీంనగర్ జిల్లాకు చెందిన సాధనా సూర్యులను సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మంద జగన్ సమక్షంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధనా సూర్యులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వారి ప్రతిభ, సేవా స్ఫూర్తిని సంఘం సభ్యులు కొనియాడారు. సమాజంలో ప్రతిభ కనబరుస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..సమాజంలో మంచి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభించినప్పుడు మరింత ఉత్సాహంతో సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు చింతకింది మల్లేష్, రాసి కంటి నాగమూర్తి, పులి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కీలక సమీక్ష

**అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇండ్ల మంజూరు చేయాలి**

**రాజేంద్రనగర్, విశాల భారతి :** ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, మౌలిక సదుపాయాల కల్పన, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇండ్లకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వ పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో రాజేంద్రనగర్ డీసీ సురేందర్, అత్తాపూర్ డీసీ మల్లయ్య, నార్సింగి సర్కిల్ డీసీ లక్ష్మారెడ్డి, శంషాబాద్ డీసీ సుమన్ రావు, హౌసింగ్ పీడీ చెంబె నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దొంగిలించిన ద్విచక్ర వాహనం పట్టివేత



**రాజేంద్రనగర్, విశాల భారతి :** శంషాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీల్లో దొంగిలించిన ద్విచక్ర వాహనం పట్టుబడింది. ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9.55 గంటలకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ 09 సీఏ 5863 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించగా, వాహనదారుడు చెల్లుబాటు అయ్యే పత్రాలను చూపించలేకపోయాడు. దీంతో పోలీసులు వాహనం వివరాలను పరిశీలించగా, క్రైమ్ నంబర్ 253/2023, ఐపీసీ 379 సెక్షన్ కింద దొంగతనం కేసులో వాహనం నమోదై ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని సంబంధిత గోపాల్‌పురం పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యల నిమిత్తం ద్విచక్ర వాహనాన్ని సంబంధిత పోలీసులకు అప్పగించారు.

## డయాబెటిక్ పాదాల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**మొయినాబాద్‌లో ఘనంగా ఐపాకాన్–2026 జాతీయ సదస్సు ప్రారంభం**

**మొయినాబాద్, ఆగస్టు 29(విహలభారతి):** డయాబెటిస్ బాధితుల్లో పాదాల సమస్యలను ముందస్తుగా గుర్తించి, అవయవాల తొలగింపును నివారించడమే లక్ష్యంగా ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో మొయినాబాద్‌లోని ఫైర్‌ఫాక్స్ రిసార్ట్స్‌లో రెండు రోజుల జాతీయ సదస్సు ఐపాకాన్-2026 ప్రారంభమైంది. ఏపీ ప్రభుత్వ విశ్రాంత ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీవీ రమేష్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదాల చికిత్సను ప్రత్యేక వైద్య విభాగంగా గుర్తించి, వైద్య కళాశాలల్లో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. డయాబెటిస్ కారణంగా అవయవాల తొలగింపును నివారించేందుకు ముందస్తు పరీక్షలు, ప్రజల్లో అవగాహన, వివిధ వైద్య విభాగాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఇండియన్ పోడియాట్రీ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఏపీఎస్ సూరి మాట్లాడుతూ.. డయాబెటిక్ ఫుట్ సమస్యలతో బాధపడుతున్న వారి కాళ్లను కాపాడటం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఐపాకాన్ లక్ష్యమన్నారు. సదస్సులో డయాబెటిక్ పాదాల సంరక్షణ, గాయాల చికిత్స, రక్తప్రసరణ పునరుద్ధరణ, ఇన్ఫెక్షన్ల నియంత్రణ, పునరావాసం తదితర అంశాలపై నిపుణులు చర్చించనున్నట్లు తెలిపారు. అమెరికన్ పోడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ డేవిడ్ బీ ఆల్వర్ మాట్లాడుతూ.. డయాబెటిస్ ఉన్నవారు పాదాలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తీవ్ర పరిణామాలను నివారించవచ్చన్నారు. పాదాల్లో సమస్యలు లేదా స్పర్శలో మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఐపీఏ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ కేవీఎన్ఎన్ సంతోష్ మూర్తి మాట్లాడుతూ.. డయాబెటిక్ ఫుట్ సంరక్షణకు సంబంధించిన అన్ని అంశాలపై వైద్య నిపుణులకు అవగాహన కల్పించేందుకు సదస్సు వేదికగా నిలుస్తుందన్నారు. సదస్సులో 30కి పైగా శాస్త్రీయ సెషన్లు, 50 మందికి పైగా నిపుణుల ప్రసంగాలు, హ్యాండ్స్‌ఆన్ వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ గుడుగాని శ్రీధర్, సైంటిఫిక్ హెడ్ డాక్టర్ జ్ఞానేశ్వర్ అత్తూరు, ఐపీఏ తెలంగాణ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ రెజినాల్డ్ డీ లామ్ తదితరులు పాల్గొన్నారు. దేశ, విదేశాల నుంచి సుమారు 400 మందికి పైగా వైద్య నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు, విద్యార్థులు సదస్సుకు హాజరయ్యారు.

## ఇన్ సర్వీస్ టీచర్ల టెట్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల బోధనా అర్హత కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికిగాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతి రోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్ 1, పేపర్ 2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9న మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ.. ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

## ఇంటి నిర్మాణ విషయంలో నిబంధనల పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు


- **కమిషనర్‌కు మెమోరాండం అందజేత**
- **డి కిషన్ సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం**



ప్రైవేటు సర్వే నెంబర్ల ముసుగులో ప్రభుత్వ భూముల్లో ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, నిబంధనల పేరుతో పేద మధ్య తరగతి ప్రజల ఇళ్లకు నిర్మాణా అనుమతులు జారీ చేయకుండా రూల్స్ ని అడ్డంపెట్టి ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరికాదని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ రాగన్న గూడ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఉన్న తొర్రూర్ తుర్కయంజాల్ కొంగర కలాన్ ఆదిభట్ల డివిజన్లలో ఉన్న అన్ని గ్రామాలు ఇప్పటికీ గ్రామపంచాయతీ స్వభావంతోనే ఉన్నాయని, ఈ గ్రామాల్లో 1974, 1984 కి ముందే లే అవుట్లు అయినప్పటికీ 2020లో నిబంధన ప్రకారం ఎల్ఆర్ఎస్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేదనే కారణంతో, ముఖ్యంగా కన్జర్వేషన్ జోన్ పేరుతో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదని, ముఖ్యంగా 18 ఫీట్ల కంటే తక్కువ ఉన్న ప్లాట్లకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రజలు తమ ఇంటి నిర్మాణం కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామకంఠం భూములకు పలు రకాల నిబంధనలు పెట్టి వేల రూపాయలు అధికంగా ఫీజులు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి వారసత్వంగా వచ్చిన పేదల గ్రామకంఠ భూములలో అనుమతులకు అడిగినంత ముడుపులు చెల్లించకపోతే రకరకాల సాకులతో అనుమతులు రిజెక్ట్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూమి అని తెలిసినా ప్రైవేట్ సర్వే నెంబర్ల ముసుగులో వేలు లక్షల్లో డబ్బులు తీసుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంటి నిర్మాణం అనుమతులు ఇస్తున్నారని ఆరోపణ చేశారు. ప్రధానంగా మన్నెగూడ, ఇంజాపూర్ సర్వేనెంబర్లు 1, 4, 6, 126, 525, తొర్రురు సర్వే నెంబర్ 383, తుర్కయాంజాల్ సర్వేనెంబర్స్ 53, 312, 323, 328, & 631, మునగనూరు సర్వేనెంబర్స్ 38, 44 మన్నెగూడ సర్వే నెంబర్ 1, 40, 41 లలో ఈ తంతు పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. సర్కిల్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో 150 గజాల లో కూడా నాలుగు ఐదు అంతస్తుల భవనాలు ఎలా కడుతున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏం సత్యనారాయణ కె అరుణ్ కుమార్ పొడేళ్ల శ్రీనివాసులు ఏ భాస్కర్ రెడ్డి కేంసారం సత్యనారాయణ అరెడ్ల మాధవరెడ్డి మద్దెల యాదయ్య సిలువేర్ రాజు సార్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష – ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**రాజేంద్రనగర్, విశాల భారతి:**

రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, ప్రభుత్వం వెంటనే రూ.15 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా విద్యార్థులు, రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు సూచన మేరకు రాష్ట్రంలోని 800 కళాశాలలకు సంబంధించిన ఫీజు బకాయిల విడుదల కోసం 8 లక్షల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడితే ప్రజల నుంచి తగిన సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జి రఘునాథ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, బుక్క వేణుగోపాల్, శ్రీధర్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవేందర్‌రెడ్డి, నారాయణ యాదవ్, జ్ఞానేశ్వర్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అభినయ్‌గౌడ్, మహిళామోర్చా అధ్యక్షురాలు మమతారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

**పాల్వంచ టౌన్ విశాలభారతి;** గంజాయి సేవిస్తున్న వ్యక్తిని పాల్వంచ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. శనివారం (29.08.2026) సీతారాంపట్నం గ్రామ శివారులో పాల్వంచ టౌన్ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఓ వ్యక్తి చెట్ల మధ్య నుంచి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని పేరు షేక్ షాబిర్, తండ్రి పేరు బాజీ, వయస్సు 22 సంవత్సరాలు, పాల్వంచకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. తాను గంజాయి సేవించినట్లు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. అనంతరం పంచనామా నిర్వహించి షాబిర్‌ను పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాచలం రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు పాల్వంచ టౌన్ పోలీసులు తెలిపారు


## ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- **మొయినాబాద్ ఇన్స్పెక్టర్ వై.మల్లికార్జున రెడ్డి**
- **మొయినాబాద్ కేంద్రంలో సైబర్ నేరాల కట్టడికి అవగాహన ర్యాలీ**

**మొయినాబాద్: ఆగస్టు 29(విశాలభారతి)** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మొయినాబాద్ ఇన్స్పెక్టర్ వై.మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ ఇన్స్పెక్టర్ వై.మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మొయినాబాద్ చౌరస్తా నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో క్రైమ్ ఇన్స్పెక్టర్ సీహెచ్.ఉపేందర్, గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అక్కడ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వై.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు పాల్పడుతున్నారని, ఇటువంటి మోసాలకు ప్రజలు గురవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మోసగాళ్లు వంద శాతం రిటర్న్స్, డైలీ ప్రాఫిట్, ఇన్‌సైడర్ టిప్స్ వంటి తప్పుడు హామీలతో అమాయక ప్రజలను ఆకర్షిస్తున్నారని తెలిపారు. నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లు వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ప్రారంభంలో నకిలీ లాభాలను చూపించి అనంతరం మరింత పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి చివరకు డబ్బు మొత్తం లాగేస్తారన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సుభాష్, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌పీజీ 2026 పరీక్షకు పటిష్ట బందోబస్తు

- **200మీటర్ల వరకు జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు నిషేధం**
- **పరీక్షా కేంద్రాల పరిధిలో నిషేధాజ్ఞలు అమలు**
- **ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోష్ ఐపీఎస్**



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న నీట్ పీజీ 2026 పరీక్ష నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. భారతీయ నాగరికత సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) 2023 లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుమికూడటం సమావేశాలు నిర్వహించడం ఇతర కార్యకలాపాలు చేపట్టడం నిషేధించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సైనిక సిబ్బంది హోమ్ గార్డులకుకు ఈ నిషేధాజ్ఞల నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భారతీయ హస్తకళలను కొనుగోలు చేసి వారసత్వాన్ని కాపాడాలి

- **చీఫ్ సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్ సవ్యసాచి ఘోష్**
- **ఇందిరాపార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైన గాంధీ శిల్ప బజార్**



**ముషీరాబాద్, విశాల భారతి:** భారతీయ హస్తకళలను కొనుగోలు చేసి వారసత్వాన్ని కాపాడాలని చీఫ్ సెక్రటరీ ఆఫ్ గవర్నమెంట్ సవ్యసాచి ఘోష్ అన్నారు. ఇందిరాపార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ హస్తకాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గాంధీ శిల్ప్ బజార్ ఎగ్జిబిషన్ ను శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సవ్యసాచి ఘోష్ మాట్లాడుతూ. భారతీయ హస్త కళలను ప్రోత్సహించి వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. పది రోజుల పాటు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగు ఎగ్జిబిషన్ను ప్రతి ఒక్కరు సందర్శించి హస్త కళలు వాటి వారసత్వాన్ని పెంపొందించాలన్నారు. ఎగ్జిబిషన్ లో దాదాపు 150 కి పైగా వివిధ రకాల స్టాల్స్ ప్రజలకు 10 రోజులపాటు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొందిన వెంకటగిరి హ్యాండ్లూమ్ సారీస్ నక్క వెంకటేశ్వరరావు చేనేత వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చల, జనరల్ మేనేజర్ కె వి ఎఉష నాగేశ్వరరావు, ఎండి మసూద్ ,కృష్ణ చారి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు నిర్మలా జ్యోతికి ఘన వీడ్కోలు

**రాజేంద్రనగర్, విశాల భారతి :** రాజేంద్రనగర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హైదర్‌గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నిర్మలా జ్యోతి పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం రాజేంద్రనగర్‌లోని ఎస్వీఎం గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు అనిత అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మలా జ్యోతి విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. హైదర్‌గూడ ప్రాథమిక పాఠశాలను జాతీయస్థాయిలో ఎంపికయ్యేలా ఆమె చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధితో పాటు పాఠశాల పురోగతికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మలా జ్యోతిని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. సహచర ఉపాధ్యాయులు ఆమెతో తమకున్న అనుబంధాన్ని, విద్యారంగంలో ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య, అత్తాపూర్ సముదాయ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజియా బేగం, ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జనార్దన్ చారి, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, యాదగిరి, మహేష్, బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ‘సోలోగా సత్తా చాటండి’ అంటూ దీపికకి సవాల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. తన కెరీర్‌లో ప్రభాస్ కంటే ఎక్కువ సినిమాలు చేశానని, సక్సెస్ విషయంలోనూ తనకంటూ ప్రత్యేక స్థానం ఉందనే అర్థం వచ్చేలా ఆమె మాట్లాడినట్లు ప్రచారం జరగడంతో నెటిజన్ల నుంచి తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది.ప్రభాస్‌ను భారతీయ సినీ పరిశ్రమలో భారీ అభిమాన గణం కలిగిన స్టార్‌గా అభిమానులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో వరుస భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను విస్తరించుకున్న ప్రభాస్‌తో తనను పోల్చుకుంటూ దీపిక చేసిన వ్యాఖ్యలు కొందరు అభిమానులకు నచ్చడం లేదు. సాధారణంగా వివాదాలకు దూరంగా ఉండే ప్రభాస్‌ను పరోక్షంగా తక్కువ చేసి మాట్లాడినట్లు భావిస్తూ సోషల్ మీడియాలో పలువురు విమర్శలు చేస్తున్నారు. దీపిక వ్యాఖ్యలు వైరల్ కావడంతో ఆమె పాత ఇంటర్వ్యూలు, గతంలో చేసిన వ్యాఖ్యలు కూడా మళ్లీ సోషల్ మీడియాలో చర్చకు వస్తున్నాయి. ఒకవైపు ఆమెకు మద్దతుగా నిలుస్తున్న అభిమానులు ఉండగా, మరోవైపు విమర్శలు చేస్తున్న నెటిజన్లు కూడా పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. దీంతో ఈ అంశం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే దీపిక స్టార్‌డమ్, మార్కెట్‌పై సోషల్ మీడియాలో మరో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. నిజంగానే తనకంటూ భారీ సోలో మార్కెట్ ఉందని భావిస్తే, పూర్తిస్థాయి లేడీ ఓరియెంటెడ్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద తన సత్తాను నిరూపించుకోవాలని కొందరు నెటిజన్లు సూచిస్తున్నారు. గతంలో దీపిక ప్రధాన పాత్రలో వచ్చిన ‘చపాక్’ సినిమా బాక్సాఫీస్ వద్ద పరిమిత స్థాయిలోనే వసూళ్లు సాధించింది. అయితే అది ప్రయోగాత్మక కథాంశంతో తెరకెక్కిన చిత్రం కావడం, అప్పటి పరిస్థితులు భిన్నంగా ఉండటం వంటి అంశాలను కూడా అభిమానులు ప్రస్తావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కెరీర్, క్రేజ్ మరింత పెరిగిన నేపథ్యంలో యాక్షన్ లేదా కమర్షియల్ అంశాలతో కూడిన భారీ లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావాలని కొందరు సూచిస్తున్నారు.ఒకవేళ దీపిక సోలోగా నటించిన సినిమా వందల కోట్ల వసూళ్లు సాధిస్తే, ఆమె స్టార్ పవర్, బాక్సాఫీస్ స్టామినా గురించి మరింత స్పష్టమైన చర్చ జరుగుతుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. స్టార్ హీరోలతో కలిసి చేసే సినిమాల్లో విజయాలను పోల్చుకోవడం కంటే, తన సొంత బలంతో భారీ విజయాన్ని అందుకోవడం ద్వారా తన మార్కెట్‌ను నిరూపించుకోవచ్చని కామెంట్లు చేస్తున్నారు.

# మంచాల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**రాత్రి 8గంటల వరకు పల్లెల్లో పర్యటించిన మల్ రెడ్డి**

**రంగారెడ్డి ఎల్లమ్మతాండలో వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు**




**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** వెనకబడిన ప్రాంతం ముద్రను తొలగించేలా మంచాల మండలంలో పండుగలా అభివృద్ధి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. నిధుల కేటాయింపులో పల్లెలకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం మంచాల మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రూ.2.07కోట్లతో వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మధ్యాహ్నం వర్షంలో తడుస్తూనే లింగంపల్లి, తాళ్లపల్లిగూడ గ్రామాల్లో పర్యటించిన మల్ రెడ్డి.రాత్రి 8గంటల వరకు పల్లెల్ని చుట్టేశారు. ముందుగా, లింగంపల్లి గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదే విధంగా, రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ నూతన భవనానికి ఆయన భూమిపూజ చేశారు. గ్రామంలో పర్యటన సందర్భంగా పలువురు మహిళలు ఎమ్మెల్యేను కలిసి, సమస్యలు విన్నవించారు. అంగన్‌వాడీ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. గర్భిణులకు, చిన్నపిల్లలకు అందుతున్న వైద్యసేవల గురించి మల్ రెడ్డి ఆరాతీశారు. లింగంపల్లిగేటు వద్ద నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో సదుపాయాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత, తాళ్లపల్లిగూడలో పర్యటించిన మల్ రెడ్డి రంగారెడ్డి... అక్కడ రూ.25లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. తిప్పాయిగూడలో రూ.7లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి, నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీర ధరించిన ఓ వృద్ధురాలిని కలిసి, సరదాగా ముచ్చటిస్తూ, పెన్షన్, చీరలు ఎలా వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్వాక్రాభవనం నిర్మాణం విషయపై మహిళలకు ఆయన హామీఇచ్చారు. చిత్తాపూర్ లో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణపనులకు మల్ రెడ్డి రంగారెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఓ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని, లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, రూ.5లక్షలతో గ్రామంలో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. జాపాల గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న ఓ లబ్ధిదారుడు మల్ రెడ్డిని ఆహ్వానించగా, వారి కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు రాఖీకట్టి, ఆశీస్సులు తీసుకున్నారు. అటు, కొర్రవానితండాలోనూ నూతన గ్రామపంచాయతీ పనులను మల్ రెడ్డి ప్రారంభించారు. రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో రంగాపూర్ లో పర్యటించిన ఎమ్మెల్యే. రూ.25లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం అనంతరం, మరో రూ.25లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.

**వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో మల్ రెడ్డి రంగారెడ్డి.**

ఎల్లమ్మతండాలో శ్రీశ్రీశ్రీ మాందాపురం వీరాంజనేయస్వామి, గణపతి, నాగదేవత విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. మూడ్రోజులుగా హోమాలు, పూజలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించగాఎమ్మెల్యే పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు. గిరిజనుల జీవన విధానంలో ప్రకృతికి ఇచ్చే గౌరవం, అడవులతో ఉన్న అనుబంధం ఎంతో గొప్పదన్న మల్ రెడ్డి. యువత తమ మూలాలను, సంస్కృతిని మర్చిపోకుండా కాపాడుకోవాలన్నారు. ఇప్పటికే దేవాలయం వద్ద బోరు వేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 317 బాధితులకు న్యాయం జరగకపోతే నిరాహార దీక్ష

**జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సెక్రెటరీ జనరల్ నాగేశ్వరరావు**






**ముషీరాబాద్, విశాల భారతి:** ఎన్నికల సమయంలో జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ సెక్రెటరీ జనరల్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం జరగకపోతే సెప్టెంబర్ లో ఇందిరాపార్క్ వేదికగా నిరాహార దీక్ష, అక్టోబర్ లో చలో గాంధీభవన్ చేపడుతామని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం జేఏసీ కార్యాలయం నుండి ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసు అని వారిని వారి సొంత జిల్లా, జోన్లకు కేటాయిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి నేటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇచ్చిన హామీ ని నిలబెట్టుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ అంశంపై పలుమార్లు నిరసనలు ధర్నాలు చేశామని ముఖ్యమంత్రి మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కార మార్గం చూపకపోవడం విచారకరమన్నారు . జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి లేబర్ సెల్ కన్వీనర్‌గా దాసరి మహేష్ యాదవ్ నియామకం

**బోడుప్పల్ విశాల భారతి;** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ చేతుల మీదుగా దాసరి మహేష్ యాదవ్ ను మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ గా నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దాసరి మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చిన జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ఆదేశించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొనె శ్రీనివాస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు లక్ష్మయ్య ఎండోమెంట్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్, డివిజన్ అధ్యక్షులు తలారి రవి యాదవ్, సీనియర్ నాయకులు వేమునూరు మురళీధర్, ఎస్ఎం ప్రగతి, భానుకుంట వేణుగోపాల్, గొల్లపూడి శ్రీనివాస్, తూప్పత్ ఆనంద్, లీలావతి, ఆదిమూలం రమాదేవి, రాజా కుమారి, బొడ్డు సంధ్య, కాంత రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్, చంచల శివకుమార్, ఆర్ వేణుగోపాల్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ ధర్మపురి అరవింద్, నరేందర్ రెడ్డి, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# వాహనాల వేలం తేదీ మార్పు.. సెప్టెంబర్ 2న నిర్వహణ



మహబూబాబాద్ జిల్లా విశాల భారతి): వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలం తేదీని మార్చినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ముందుగా సెప్టెంబర్ 1, 2026న మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించాల్సిన వాహనాల వేలాన్ని ఒక రోజు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి పీ. కరంచంద్ ఆదేశాల మేరకు ఈ వేలం కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2, 2026న మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ నేరాల్లో పట్టుబడి శాఖ ఆధీనంలో ఉన్న వాహనాలను నిబంధనల ప్రకారం బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు మారిన తేదీని గమనించి వేలం కార్యక్రమంలో పాల్గొనాలని మహబూబాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. చిరంజీవి సూచించారు..

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.